క్లుప్తంగా

మహిళా హక్కుల రక్షణకు పనిచేయండి

ఎమ్మెల్యే డీఎన్నార్



కైకలూరు: మహిళా హక్కుల సంరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. ఇటీవల వరల్డ్ కౌన్సిల్ ఫర్ ఉమెన్ రైట్స్ (డబ్ల్యూసీడబ్ల్యూఆర్) ఏలూరు జిల్లా అధ్యక్షురాలిగా చావలిపాడు గ్రామానికి చెందిన దోమతోటి సలోమి ఎన్నికయ్యారు. ఆమె మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే డీఎన్నార్‌ను ఆయన నివాసం వద్ద కలసి పుష్పగుచ్ఛాన్ని శుక్రవారం అందించారు. మహిళల అభివృద్ధి కోసం అన్ని విధాలా సాయం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

డ్రెయినేజీ పూడిక తీత

పామర్రు: స్థానిక గుడివాడ రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురుగు డ్రెయిన్ పూడికతీత పనులను గ్రామ సర్పంచ్ కేతావతు కస్తూరి ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి సుమారు కిలోమీటరు వరకు ఉన్న పామర్రు మురుగు డ్రెయిన్ పూడిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై సర్పంచ్ నేషనల్ హైవే అధికారులతో సంప్రదించి ప్రొక్లెయినర్‌తో డ్రెయిన్‌లో పూడికను తొలగించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, గ్రామకార్యదర్శి అబ్దుల్ సలీం, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు సాయి, భాస్కర్ పాల్గొన్నారు.

రామ జన్మభూమి అక్షింతల పంపిణీ



పమిడిముక్కల: వీరంకిలాకు రామమందిరంలో శుక్రవారం రామ జన్మభూమి అక్షింతలను పంపిణీ చేశారు. భక్తులకు విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు అక్షింతలను అందజేశారు. అక్షింతలను గ్రామ గ్రామాన పంపిణీ చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో భాగవతుల ఆంజనేయులు, అశోక్‌కుమార్, చెక్కా ఆంజనేయులు, సురేష్, రమేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడి: ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షుడు ఉప్పాల.. బూరగడ్డ శ్రీనాథ్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో జనవరి ఒకటో తేదీ నుంచి 5 వరకు ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేస్తామని మండల విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి పల్లా అరవింద్ తెలిపారు. వానపాముల గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వరరావు స్వామి ఆలయంలో అయోధ్య నుంచి తెచ్చిన అక్షింతలను వారం రోజులు పూజలు చేసి మండలంలోని అన్ని గ్రామాల్లో రామాలయాల్లో ఉంచుతామన్నారు. పెదపారుపూడి రామయలంలో కూడా అక్షింతలు ఇస్తామన్నారు. రామ సేవకులు దోనేపూడి రామస్వామి, కుందేటి శివపార్వతి, అరేపల్లి నాగరాణి, కాగిత నాగలక్ష్మి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై ప్రజావేదిక

మొవ్వ: ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదికను శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ ప్రజా వేదిక ద్వారా మండల పరిధిలోని 21 గ్రామాల్లో జరిగిన 2242 ఉపాధి పనులపై ఐదుగురు డీఆర్‌పీలు చేసిన ఆడిట్ నివేదికలను అధికారులకు వెల్లడించారు. ఈ ప్రజా వేదిక ప్రొసీడింగ్ అధికారిగా ప్రాజెక్ట్ పీడీ జీవీ సూర్యనారాయణ వ్యవహరించగా మండల ఎంపీపీ ఎంపీపీ కొండేటి ఇందిర, ఏపీవో శ్రీలత, ఏపీడీలు నాంచారయ్య, రామ్మోహనరావు, ఎస్ఆర్‌పీ రాజులతో పాటు డీఆర్‌పీ, డీఆర్‌ఏలు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు శిక్షణ

గుడివాడ టౌన్: ఐటీఐలో రెండేళ్ల శిక్షణ పూర్తిచేసుకుని పాలిటెక్నిక్ డిప్లమాలో ప్రవేశానికి కావలసిన పరిజ్ఞానం కొరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కేబీఆర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ జి.హరి ధర్మేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 2వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఐటీఐ కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఐటీఐ పూర్తి చేసిన సర్టిఫికెట్ జిరాక్స్‌లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 08674–295953, 9985162555ను సంప్రదించాలని కోరారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

కైకలూరు: గృహ నిర్మాణాలను లబ్ధిదారులు వేగంగా పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) సూచించారు. ఏలూరు రోడ్ వైఎస్సార్ జగనన్న గ్రీన్ విలేజ్‌లో నిర్మాణాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఆర్త సంస్థ నూతన టెక్నాలజీతో నిర్మాణాలు చేపడుతోందన్నారు. లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రీన్ విలేజ్‌లో అన్ని మౌలిక సౌకర్యాలను కల్పించామన్నారు.

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో జేసీ లావణ్యవేణి



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి

ముదినేపల్లి రూరల్: ప్రజల నుంచి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి సూచించారు. స్థానిక వీ కన్వెన్షన్ హాలులో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సచివాలయాల సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. సమస్యలను సంతృప్తికరంగా పరిష్కరించాలంటూ ఇందుకు సంబంధించి కొన్ని మార్గదర్శకాలను అధికారులు, సిబ్బందికి సూచించారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో సమస్యలకు సంబంధించి స్పందన కార్యక్రమంలో అర్జీలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. వీటిలో రైతుభరోసా, శానిటైజేషన్, ఫిషరీస్, ఉపాధి హామీ పథకం, సర్వే వంటి ప్రధాన సమస్యలు ఉంటున్నాయన్నారు. ఇలాంటి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుడికి సంతృప్తికరమైన సమాధానం ఇవ్వడం ద్వారా సమస్య పరిష్కారం జరుగుతుందన్నారు. సమస్యల పరిష్కారంలో అవగాహన లేకుండా దిగువ స్థాయి సిబ్బంది చేస్తున్న కొన్ని పొరపాట్ల వల్ల అర్జీలకు సరైన పరిష్కారం దొరక్క తిరిగి అదే సమస్యలపై అర్జీలు వస్తున్నాయన్నారు. వీటి పరిష్కారానికి సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉడాలంటూ పలు మార్గదర్శకాలను సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలైన రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు, తడిసిన ధాన్యం కొనుగోలుకు సంబంధించి పలు అర్జీలు ప్రజల నుంచి స్వీకరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు, వ్యవసాయశాఖ జేడీ వై.రామకృష్ణ, ఆర్డీవో ఎంఎస్‌కే ఖాజావలి, డీపీవో టి.శ్రీనివాస విశ్వనాథ్, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, తహసీల్దార్ కె.శ్రీనివాస్, ఎంపీడీవో పి.మల్లీశ్వరీ పాల్గొన్నారు.

ప్రజలకు జరిగిన మేలును ప్రచారం చేయండి

ఎమ్మెల్యే డీఎన్నార్



గుర్తింపు కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మేలును సామాజిక మాధ్యమాల ద్వారా కార్యకర్తలు ప్రచారం చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) సూచించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద నియోజకవర్గ సోషల్ మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సమాజంలో సోషల్ మీడియా పార్టీలకు ప్రాణవాయువులా మారిందన్నారు. చేసిన మంచి పనులను పది మందికి తెలియజేయడం కర్తవ్యంగా అందరూ భావించాలన్నారు. ఏలూరు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రతినిధులు సైనికుల్లా పోరాడాలన్నారు. అసత్యాలను ఖండించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం సోషల్ మీడియా కన్వీనర్లు, కో–కన్వీనర్లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కో–కన్వీనర్లు ప్రభాకర్ రెడ్డి, చిన్ను శ్యామ్, కై కలూరు అసెంబ్లీ కన్వీనర్ కూనవరపు సతీష్, కో–కన్వీనర్లు బోయిన రామరాజు, సాతునూరి జోజి, మనిమాల రాజేష్, జక్కా రమేష్, కైకలూరు మండల సోషల్ మీడియా కన్వీనర్ రామ్ శ్రీమహేష్, కో–కన్వీనర్లు కూనవరపు రాజశేఖర్, రేగిశెట్టి రాము, బందా నారాయణ, మండవల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ భూపతి ప్రవీణ్ కుమార్, కో–కన్వీనర్లు దాకరపు క్రాంతి, కుంచె నాగిరెడ్డి, నిమ్మకాయల అరవింద్, ముదినేపల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ పేర్ని పృథ్వి, కో–కన్వీనర్లు బేతూ రాజా, తాడంకి రాజేష్, మీగడ సూర్య, పంతగాని రత్నం, కలిదిండి మండల సోషల్ మీడియా కో– కన్వీనర్ పేటేటి మహేష్, నాలుగు మండలాల సచివాలయ సోషల్ మీడియా కన్వీనర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ ఇందిర, జెడ్పీటీసీ పార్వతి

మొవ్వ: ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతులుగా ఎదగాలని ఎంపీపీ కొండేటి ఇందిర సూచించారు. మొవ్వ గ్రామంలోని శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు, 10వ తరగతి విద్యార్థులకు జగనన్న స్ఫూర్తి పుస్తకాలను పంపిణీ చేశారు. ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. మొవ్వ, కోసూరు, కాజ, మంత్రిపాలెం, పెడసనగల్లు గ్రామాల్లోని 8వ తరగతి చదువుతున్న 136 మందికి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. మొవ్వ మండలానికి 467 ట్యాబ్‌లు మంజూరుకాగా తొలి విడతగా 290 ట్యాబ్‌లు మండలానికి వచ్చాయి. పాఠశాల హెచ్ఎం ఎస్.సాంబశివరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, ఎంఈవో శ్రీలక్ష్మి, అయ్యంకి సర్పంచ్ నాగనబోయిన సునీల్, మంత్రిపాలెం ఎంపీటీసీ కాకుమాని శ్రీలక్ష్మి, వార్డు మెంబరు నల్లగుల్ల మంగమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యారంగంలో డిజిటల్ విప్లవం తీసుకువచ్చారని సర్పంచ్ జంపాన ధనలక్ష్మి తెలిపారు. తాడంకి హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు శుక్రవారం సర్పంచ్ ధనలక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కంభపు రాంబాబు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో రామానుజన్ జయంతిని ఘనంగా జరిపారు. రామానుజన్ చిత్ర పటానికి నివాళుల ర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలిదిండి: భవిష్యత్తు తరాలకు అందించే విలువైన ఆస్తి విద్య మాత్రమే అని కొత్తూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం ఎఎస్ఎన్ బెనర్జీ అన్నారు. పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. సర్పంచ్ పి.భోగేశ్వరరావు, ఎంపీటీసీ ఎస్.ఏడుకొండలు, పేరంట్స్ కమిటీ చైర్‌పర్సన్ వై.ఈశ్వరి మాట్లాడారు. పీఎంసీ వైస్ చైర్మన్ సీహెచ్ వినోద్ రాజు, పాఠశాల సిబ్బంది వై.రాజేంద్రప్రసాద్, టి.పాపాయమ్మ తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాని ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు



గుడివాడ టౌన్: గుడివాడ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. వైకుంఠ దర్శనమిస్తున్న స్వామివారిని భక్తులు దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని, మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన పవిత్రతను సంతరించుకున్న ముక్కోటి ఏకాదశి పూజల్లో భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలి



విజేతలకు బహుమతులు అందిస్తున్న అధ్యక్షుడు సురేష్‌చంద్రారెడ్డి

పామర్రు: మూఢనమ్మకాలతో జరుగుతున్న అన్యాయాలు, మోసాల నుంచి ప్రజలకు కాపాడేందుకు జన విజ్ఞాన వేదిక అవిర్భవించిందని జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు డాక్టర్ పి.సురేష్‌చంద్రా రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టును శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి ఆయన బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాల్యం నుంచి శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిమ్మకూరు రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ స్థానం, పసుమర్రు జెడ్పీహైస్కూల్ విద్యార్థులు ద్వితీయస్థానంలో నిలిచారని తెలిపారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో స్థానిక శ్రీనివాస హైస్కూల్ విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ, ఏఎస్ఎం హైస్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన వేదిక నాయకులు కంచర్ల కోటేశ్వరరావు, కాకి నాగ మల్లేశ్వరరావు, దనుకు రఘునాథరావు, హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రామానుజన్ జయంతి



గురజ జెడ్పీ హైస్కూల్లో నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



విజేతకు బహుమతి ప్రదానం



ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ



నందివాడలో రామానుజన్ నంబర్ 1729 ఆకృతిలో నిలబడిన విద్యార్థులు

ముదినేపల్లి రూరల్: ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి కార్యక్రమాన్ని మండలంలోని గురజ జెడ్పీ హైస్కూల్లో శుక్రవారం నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని కోనేరు మాలతి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు ఆంజనేయప్రసాద్, కేఎస్‌వీ లక్ష్మి, ఈడే వెంకటేశ్వరరావు, కె.నాగరాజు, పి.నాగేశ్వరరావు, గౌసియా పాల్గొన్నారు.

కై కలూరు: గణితశాస్త్ర పితామహుడు రామానుజన్ జయంతిని కై కలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో శుక్రవారం నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డి.ఉదయ ప్రకాష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రామానుజన్ లెక్కల సూత్రాలు, ఆయన జీవిత చరిత్రపై అవగాహన కల్పించారు. రామానుజన్ గణిత జ్ఞానాన్ని అందరూ ఆచరించాలన్నారు. పోస్టర్ పెయింటింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అధ్యాపకులు ఆర్.జలబాబు, కామర్స్ విభాగాధిపతి నున్న శ్రీనివాసరావు, ఎం.హరిబాబు, బి.వేదాంతం, జగన్మోహన్‌రావు, భబిత, జ్ఞాన ప్రసూనాంబ, కుముద పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: మండలంలోని అంగలూరు ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణా జిల్లా సంస్థ (డైట్)లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్రవేత్త రామానుజన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. గణిత పోటీల్లో విజేతలకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. అనంతరం సెమీ క్రిస్మస్‌ను నిర్వహించి కేక్‌ను కట్ చేశారు. ఛాత్రోపాధ్యాయులు నాటిక రూపకల్పన ప్రదర్శించి అందర్నీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పి.వినయకుమార్, జయశ్రీ, ప్రకాశం, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పామర్రు: గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని పలు పాఠశాలలో నేషనల్ మేథమేటిక్స్ డే ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పామర్రులోని జెడ్పీ హైస్కూల్‌లో గణితశాస్త్రంపై ఎగ్జిబిషన్ నిర్వహించారు. గణితంలో క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఇందిరా రాణి, గణిత ఉపాధ్యాయులు కె కిషోర్‌కుమార్, ఏ బ్రహ్మయ్య, కె.లక్ష్మీరాధిక, వీవీ శివరాములు పాల్గొన్నారు. స్థానిక హితమ్ స్కూల్‌లో ముగ్గులతో అలంకరించారు. మాథ్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ ఎన్‌హేమంత్ రెడ్డి, దేవి విమల పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ప్రాజెక్టు చేసిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. అడ్డాడ గ్రామంలోని అరవింద హైస్కూల్‌లో లెక్కల రంగవల్లులను విద్యార్థులు ప్రదర్శించారు. గణిత ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రమణ మూర్తిల ఆధ్వర్యంలో విద్యార్థులు పలురకాల గణిత ముగ్గులను వేశారు. ఉత్తమంగా ముగ్గులు వేసిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.

కైకలూరు: ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని కై కలూరు బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రముఖ కాంట్రాక్టర్ బూరుబోయిన శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో బహుమతులు అందించారు. అనంతరం దాతను సన్మానించారు. పాఠశాల హెచ్ఎం జి.అన్నపూర్ణ, గణిత ఉపాధ్యాయిని ఎస్‌వీఎల్ఎస్ అనసూయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కొండంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి హెచ్ఎం సీహెచ్ లక్ష్మీనారాయణ నివాళులర్పించారు. అనంతరం గణిత ఉపాధ్యాయని బి.ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో విద్యార్థులు గణిత ప్రాజెక్టులను ప్రదర్శించారు.

గుడివాడ టౌన్(నందివాడ): గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి వేడుకలు నందివాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. నందివాడ జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులు రామానుజన్ నంబరుగా పిలిచే 1729 ఆకృతిలో నిలబడి నివాళులర్పించారు. ఎంపీపీ పెయ్యల ఆదాం, సర్పంచ్ సర్లె రత్నకుమారి, ఏపీసీఓఎస్ట్ కృష్ణాజిల్లా కో–ఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా' విజయవంతం చేయండి

ఆర్డీఓ పద్మావతి



గుడివాడలో ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్డీఓ పద్మావతి

గుడివాడ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్డీఓ పి.పద్మావతి కోరారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో శుక్రవారం ఆడుదాం ఆంధ్రా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్డీఓ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.ఆంజనేయులు, ఎంపీడీఓ ఏవీ రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండవలి: 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము) కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుంచి 15 రోజుల పాటు 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎంపీడీఓ సీకే వెంకటరమణ మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామ సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల కార్యదర్శులు టీమ్ ఎంపిక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. తహసీల్దార్ కె.రాజ్‌కుమార్, ఏఓ జె.శ్రీనివాస్, ఈఓపీఆర్డీ బి.ఆనందబాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పీఈటీలు పాల్గొన్నారు.

జగనన్న మళ్లీ సీఎం కావాలి



గుడివాడ 20వ వార్డులో పథకాల బ్రోచర్‌లు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గుడివాడ టౌన్: స్థానిక స్లాటర్ పేటలోని 20వ వార్డు సచివాలయంలో 'ఆంధ్రప్రదేశ్‌కు సీఎం జగన్ ఎందుకు కావాలి' అనే కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్ల జగనన్న పాలనలో వార్డుకు చెందిన 3,347 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా రూ.10 కోట్ల 64 లక్షల 65 వేల 617, 1,205 మంది లబ్ధిదారులకు పరోక్షంగా రూ.4 కోట్ల 35 లక్షల 67 వేల 913, మొత్తం రూ.15 కోట్ల 35 వేల 530 లబ్ధిచేకూర్చడంతో పాటు 219 ఇళ్లపట్టాలు, 289 టిడ్కో ఇళ్లు ఇచ్చిన ఘనత జగన్ మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. అందుకే జగనన్న పాలన మళ్లీ కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మలిరెడ్డి రవి, సచివాలయ ఇన్‌చార్జ్ కృష్ణమోహన్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకటలక్ష్మీ కుమారి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నీలాకాంత్, ఉపాధ్యక్షుడు మామిళ్ల ఎలీషా, పార్టీ నాయకులు రమణకుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏసు బోధనలు ఆదర్శనీయం



సెమీక్రిస్మస్ వేడుకలో పాల్గొన్న బార్ సభ్యులు

కైకలూరు: ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆదర్శనీయమని ఫాదర్ వట్టిప్రోలు సునీల్ అన్నారు. బార్ అసోషియేషన్ అధ్యక్షుడు మాడెం సత్యానారాయణ ఆధ్వర్యాన బార్ హాలులో సెమీ క్రిస్మస్ వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. కేక్ కట్ చేసి ఏసు బోధనలు, కీర్తనలు పాడారు. బార్ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి ఏటా సెమీ క్రిస్మస్ నిర్వహించి సహచర క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలుపుతామన్నారు. సీనియర్ న్యాయవాది తుమ్మలపల్లి బాలకృష్ణారావు ఏసు సందేశాన్ని వినిపించారు. అనంతరం అందరూ ప్రేమ విందు చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బందెల లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు ఎంఎస్ఎస్.రాజు, మహిళా సెక్రటరీ రమాదేవి, ట్రెజరర్ లక్ష్మి, మహిళా ప్రతినిధి మున్నీ, జాయింట్ సెక్రటరి చావలి శంకర శాస్త్రి, సాంస్కృతిక కార్యక్రమ ప్రతినిధి మురళీపవన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వడ్లాని శ్రీరామచంద్రమూర్తి, న్యాయవాదులు పాల్గొన్నారు.

పామర్రు: ప్రభువైన ఏసు క్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమని పామర్రు వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు అన్నారు.స్థానిక బాపూజీ పేటలోని బేతని ప్రార్ధన మందిరంలో నిర్వహించిన సెమీక్రిస్మస్ వేడుకల్లో ఆయన శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో శాంతి పెంపొందేందుకు పాస్టర్లుప్రత్యేక శ్రద్ధ తీసుకుని సేవలను నిర్వహించాలని అన్నారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలైన వారికి బహుమతులను ప్రదానం చేశారు. మండల కో ఆప్షన్‌సభ్యులు ఎండీ హస్మతుల్లా, బేతని ప్రార్ధనా మందిరం పాస్టర్లు తానేటి యోహోషువా, భారతి తదితరులు పాల్గొన్నారు.

రచయిత వెంకట సుబ్బయ్యకు నివాళి

గుడివాడ టౌన్: ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షుడు, విశ్రాంత ఆర్డీఓ సోమేపల్లి వెంకట సుబ్బయ్య సంస్మరణ సభ శుక్రవారం స్థానిక ఎన్జీఓస్ హోమ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ కె.ఆంజనేయులు మాట్లాడుతూ ఒక అధికారిగా డివిజన్ రెవెన్యూ ఉద్యోగులను నడిపిస్తూ కవితలు, రచనల్లో సైతం ఆయన ప్రతిభను కనబర్చిన అజాత శత్రువు వెంకట సుబ్బయ్య అని అన్నారు. నిత్యం నవ్వుతూ తన సిబ్బందిని ముందుకు నడిపిస్తూ వివాద రహిత అధికారిగా పేరు పొందారన్నారు. ఎన్జీఓస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ ఫరీద్ బాషా, జి.రాజేంద్ర ప్రసాద్, ఫ్రెండ్స్ ప్రోగ్రెసివ్ ఫ్రంట్ కన్వీనర్ డీఆర్‌బీ ప్రసాదు, కె.అప్పారావు, పీడీ నరేష్, వాసవిక్లబ్ సభ్యులు గాదె మోహన్ బాబు, రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

మినరల్ మిక్సర్ ప్యాకెట్ల పంపిణీ

పాలవరం(పామర్రు): డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పశువులకు అవసరమైన మినరల్ మిక్సర్‌ను శుక్రవారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్రి సీహెచ్ఎస్ ఆపరేషన్స్ స్టాఫ్ ప్రోగ్రామ్ మేనేజర్ తుషార్, జిల్లా మేనేజర్ పోట్లూరు నరేష్, ఏపీ–1962 వాహనంలో పని చేస్తున్న పశు వైద్యులు బి.వెన్నెల, జి.సుకన్య, కె.సోనియాదేవి, ఎం. గోపినాథ్, సిబ్బంది కలిసి పాడి పశువులు ఉన్న రైతులకు ఈ పోషకాలను అందించారు. రైతులు, పశుపోషకులు పాల్గొన్నారు.

క్రిస్మస్ కానుకల పంపిణీ

పామర్రు: మండల పరిధిలో పాస్టర్లకు స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సౌజన్యంతో క్రిస్మస్ కానుకలను శుక్రవారం అందజేశారు. పామర్రు గ్రామంలోని 18,18,19 వార్డుల్లో పాస్టర్లకు పార్టీ నాయకులు కార్యకర్తలు నూతన వస్త్రాలను, స్వీట్లను అందజేశారు. ఏఎంసీ వైస్ చైర్మన్ నయీముద్దీన్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, మండల ఆర్బీకే అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, విజయవాడ కృష్ణా మిల్క్ యూనియన్ జిల్లా బోర్డు డైరెక్టర్ బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, వార్డు మెంబరు ఏ శ్రీహరి, పార్టీ నాయకులు బొమ్మారెడ్డి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.11 లక్షలతో బోరు ఏర్పాటు

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం శివారు గ్రామాల్లో ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు బోరులు ఏర్పాటు చేశామని నాయకులు అన్నారు. శుక్రవారం నందివాడ మండలం కుదరవల్లి గ్రామంలో రూ.11 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆధ్వర్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ బోరు నిర్మించడం జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, ఎంపీపీ పెయ్యల ఆదాం, గ్రామ సర్పంచ్ వసంతుల సత్యవతి, ఎంపీటీసీ జి.చైతన్య జ్యోతి, ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు, ఎస్ఐ శిరీష, వైఎస్సార్‌సీపీ నాయకులు కందుల నాగరాజు, తోట నాగరాజు, వసంతుల కృష్ణ, గుజ్జుల లాజరు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సహస్ర దీపారాధన

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ షష్ఠి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి సహస్ర దీపారాధన, సహస్ర లింగార్చన కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.